# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 31.10.2019**

**ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టే మిషన్ బిల్డ్ ఎపి నిర్ణయాన్ని ఉపసంహరించాలి.**

మిషన్ బిల్డ్ ఎపి పేరుతో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లకు చెందిన భూములను అమ్మి ఆ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వ భూములను పెద్దలకు కట్టబెట్టే ఈ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని రద్దు చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

పేదలకు ఇళ్ల స్థలాలు, భూమి లేని పేదలకు సాగుభూమి పంపిణీ కొరకు ప్రస్తుతం భూములు అవసరాలకు తగినన్ని లేవని రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు చెబుతూ మరో వైపు ప్రభుత్వ బొక్కసాన్ని నింపుకోవడానికి భూములను తెగనమ్మాలని నిర్ణయించడం శోచనీయం. ప్రజా ప్రయోజనాలు, భవిష్యత్‌లో అవసరాలకు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఉంది. అంతేగాని నవరత్నాలు, నాడు – నేడు పేరుతో మౌలిక సదుపాయాలు, విద్య, వైద్య రంగాలలో సౌకర్యాల కల్పన పేరుతో నిధుల కొరకు ప్రభుత్వ భూములను విక్రయించడానికి పూనుకోవడం గర్హనీయం. ఈ పేరుతో ఇప్పటికే పేదలు నివసిస్తున్న భూములు, సాగు చేసుకుంటున్న భూములను ఖాళీ చేయించి పెద్దలకు కట్టబెట్టే ప్రమాదం ఉంది. గత ప్రభుత్వం భూములను తెగనమ్మితే వ్యతిరేకించిన వైసిపి నేడు అదే బాటలో భూములను అమ్మాలని నిర్ణయించడం తగదు. సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలకు ప్రత్యామ్నాయ మార్గాలలో నిధులు సమకూర్చుకోవాలి తప్ప భూములు విక్రయించడం సమంజసం కాదని భావిస్తున్నాము.

**మీడియాపై ఆంక్షలు ఉపసంహరించుకోవాలి**

రాష్ట్ర ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించేలా మీడియా మీద ఆంక్షలు విధిస్తూ జారీ చేసిన జివో ఆర్‌జె నెం. 2438 ను వెంటనే ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

పత్రికలు, ఛానల్స్, సోషల్ మీడియాలో నిరాధార వార్తలు ప్రచురిస్తే కేసులు నమోదు చేయాలని వివిధ ప్రభుత్వ శాఖాధిపతులకు అధికారాలు జారీ చేయడం సరి కాదు. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ వాటిపై నిర్బంధం ప్రయోగించడాన్ని సిపిఐ(ఎం) ఖండిస్తోంది. ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా ఎటువంటి వార్తలు వ్రాయకుండా నిరోధించడమే ఈ జివో ఉద్దేశ్యం. పత్రికా స్వేచ్ఛపై నిర్బంధం విధించడం ప్రజాస్వామ్యానికే హానికరం. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాల ద్వారా మరియు రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇటువంటి చర్యలు సమంజసం కాదు.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి